క్లుప్తంగా

ఇంటి స్థలాలు ఇవ్వండి



వాజేడు: ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ గురువారం గుమ్మడి దొడ్డి సర్పంచ్ పాయం జయలక్ష్మి, కృష్ణాపురం సర్పంచ్ పూనెం నాగచంద్ర ఆధ్వర్యంలో రెండు గ్రామాల ప్రజలు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ప్రతీ ఏడాది గోదావరి వరదల సమయంలో బిక్కు బిక్కు మంటు బతకాల్సి వస్తుందని తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా ఎత్తైన ప్రదేశాల్లో ఇంటి స్థలాలు, వాటికి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

రాజయ్య సేవలు మరువలేనివి



వెంకటాపురం(కె): భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య సేవలు మరువలేనివి అని సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు. గురువారం మండల కేంద్రంలో సున్నం రాజయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టెం ఆదినారాయణ, గ్యానం వాసు, కట్ల నర్సింహాచారి, ప్రసాద్, మానిక్యం హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు



ఏటూరునాగారం: జిల్లాలోని ప్రసా వద్ద రోడ్డు సరిగ లేక బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న అన్నారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజుల నుంచి బస్సులు నిలిపివేయడం వల్ల అనేక మంది ప్రయాణికులు అష్టకష్టాలు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చిటమట రఘు, వావిలాల నర్సింగరావు, రియాజ్, ముత్తేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో వరదల కారణంగా దెబ్బతిన్న, ఇసుక మేటలు వేసిన పొలాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారయణరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాలు నష్ట పోయిన వివరాలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నాయ్యం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా నష్టపోయిన కుటుంబాలను సీఎం కేసీఆర్, ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. మానేరు నదిపై కరకట్టల నిర్మాణం చేపట్టాడాని ప్రభుత్వం దృష్టికి తీసుకపోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

మల్హర్: పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. సామాజిక నాయ్యం కోసం బీసీలు ఐక్యంగా పోరడాలని వెల్లడించారు. ఈనెల 8న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీ కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

ఎస్ఎస్ తాడ్వాయి: నులి పురుగు నివారణ కోసం 19 సంత్సరాల లోపు వారు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా వైద్యాధికారి ఆడెం చిరంజీవి అధ్వర్యంలో మండల కేంద్రంలో అంగన్‌వాడీ 2 కేంద్రంలోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై పిల్లలకు మాత్రలు వేశారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలోని విద్యార్థులకు కూడా మాత్రలు పంపిణీ చేశారు. 1-19 ఏళ్ల పిల్లలకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మల్లీశ్వరి, హెచ్‌డీ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ రాధిక పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: చిన్నపిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక వైద్యులు అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ, తుపాకులగూడెం పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ,శ్రీనివాస్, స్వామి, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్(చెల్పాక) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రొయ్యూరు హెల్త్ వెల్నెస్ సెంటర్, రామన్నగూడెం ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రం, రాంనగర్‌లోని ప్రైమరీ స్కూల్, అంగన్ వాడీ కేంద్రంలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌ను అందజేసినట్లు వైద్యురాలు సుచరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సర్పంచ్ కృష్ణ, ఏఎన్ఎమ్ ధనలక్ష్మి, హెల్త్ అసిస్టంట్ జైల్ బాబు, ఆశ కార్యకర్తలు, పాఠశాల ఉపధ్యాయులు, అంగన్ వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

వీరాపురంలో..

మండలంలోని వీరాపురం, తదితర పాఠశాలల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ గోలిలను వేసినట్లు ఏఎన్ఎం ఆదిలక్ష్మి తెలిపారు. అలాగే న్యూట్రీషన్ కిట్లను గర్భిణులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత సుమతి, పంచాయతీ కార్యదర్శి సందీప్, ధనలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకులవారిఘణపురంలో..

మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురంలోని ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేసినట్లు వైద్యురాలు సుమలత తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శారద, హెచ్ఎస్ కమల, ఝాన్సీలక్ష్మి, సుగుణావతి, సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: చిన్నారులకు మాత్రలు వేస్తున్న దుర్గం రమణయ్య

మంగపేట: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలోని 01 నుంచి 19 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను వేయించారు. అదే విధంగా చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యాధికారి నిఖిల్‌కుమార్, యమున ఆధ్వర్యంలో మాత్రలను వేయించారు. సీహెచ్ఓ సత్యవతి, హెచ్‌వి గంగమ్మ, హెచ్ఈ జయశ్రీ, చుంచుపల్లి పీహెచ్‌సీ పీహెచ్ఎన్ శైలజ పాల్గొన్నారు.



ఏటూరునాగారం: ఆకులవారిఘణపురంలో..



కన్నాయిగూడెంలో..



రామన్నగూడెంలో..



మంగపేటలో..

నష్టపరిహారం అందించాలి

ములుగు: ఇటీవల కురిసిన వరుస వర్షాలతో వరదల్లో కొట్టుకపోయి, విద్యుదాఘాతంతో మృతిచెందిన బాధిత కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన వారికి నూతన నిర్మాణాలకు గానూ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరి చేయాలని లేని పక్షంలో రూ.5లక్షల సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కొట్టుకు పోయిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. జరిగిన నష్టంపై ఆయా శాఖల అధికారులు ప్రభుత్వానికి నివేదికలను అందించాలని అన్నారు. వరదలతో ఒక వైపు రాష్ట్రం అతలాకుతలం అవుతున్న సమయంలో సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటన చేపట్టడం సిగ్గు చేటని అన్నారు. ముందుగా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడాలని అన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న బీజేపీ నాయకులు

మంగపేట: మంగపేట మండలం బీజేపీ నాయకుడు పలిచెర్ల వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ మేరకు రూ.10 వేలను పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అందించారు. ఆయన వెంట గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, పాలసీ అండ్ రిసెర్చ్ ఇన్‌చార్జ్ భూక్య రాజునాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముర్రు పాలతో రోగ నిరోధక శక్తి



వెంకటాపురం(కె): సీమంతాలు చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు



వాజేడులో..

వెంకటాపురం(కె): ముర్రు పాలతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ శిరీష అన్నారు. గురువారం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని యోగతా నగర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగణ్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శిరీష మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ముత్తమ్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు రమాదేవి, చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్స్ కృష్ణవేణి, సమ్మక్క, రమణ, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

వాజేడు: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య దాయకమని వెంకటాపురం(కె) సీడీపీఓ శిరీష అన్నారు. మండల పరిధిలోని గణపురం గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలన్నారు. అనంతరం సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీడీపీఓ ముత్తమ్మ, సూపర్ వైజర్లు పుష్పలత, రమాదేవి, చంద్ర కళ ఉన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాజేడు: వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై



వెంకటాపురం(కె)లో..

వాజేడు: మండల పరిధిలోని కొంగాల క్రాస్ వద్ద జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహించారు. హైవేపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు పంచాయతీ విజయపూరి కాలనీ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద ముమ్మరంగా పోలీసులు వాహన తనిఖీలను గురువారం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో మిషన్ భగీరథ కార్మికుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కట్ల నర్సింహాచారి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మిషన్ భగీరాథ మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నర్సింహాచారి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ కార్మికులు కొన్ని నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి పరిస్థితి దయనియంగా ఉందన్నారు. ఇప్పటికైన కార్మికుల జీతాలు చెల్లించెలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అనంతరం మిషన్ భగీరథ కార్మికుల మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నర్సింసహామూర్తి, కార్యదర్శిగా సార్లం నరేందర్, కోశాధికారిగా నవీన్‌ను ఎన్నుకున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



ఎస్ఎస్‌తాడ్వాయి: వంట సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాణిశ్రీ



మేడారంలో..



ఏటూరునాగారంలో..



ములుగు రూరల్: సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాన్ని బాధిత కుటుంబాలకు అందజేస్తున్నారు. ఈ మేరకు గురువారం గోవిందరావుపేట మండలంలోని వరద ప్రాంతాల ప్రజలకు నిహారిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. వరద బాధితులకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు చేయాలని ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, రేవంత్‌యాదవ్, వంశీ, ఎల్లావుల అశోక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని ఎలిశెట్టిపల్లి వరదముంపునకు గురై నిరాశ్రయులైన ఎలిశెట్టిపల్లి ప్రజలకు దుప్పట్లు, బ్రెడ్స్, బిస్కెట్లను గురువారం చెల్పాక ఆశ్రమ పాఠశాలలో కరీంనగర్ మాజీ(వీఆర్ఎస్) దేవ్‌సింగ్ అందజేశారు. అలాగే ఆకులవారి ఘణపురంలోని గిరిజనులలతోకలిపి 185 మందికి పంపిణీ చేశారు. ఎంపీటీసీ కోట నర్సింహులు, సర్పంచ్ పల్క చిన్నన్న, ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ

వర్షాల కారణంగా పస్రా వద్ద రోడ్డు తెగిపోవడంతో ఏటూరునాగారంలో గత వారం రోజుల నుంచి ఇక్కడే ఉంటున్న ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు మాజీ(వీఆర్ఎస్) కమిషనర్ భూక్య దేవ్‌సింగ్ గురువారం దుప్పట్లను అందజేశారు. వారం రోజుల నుంచి బస్టాండ్‌లోనే తలదాచుకుంటున్న ఆర్టీసీ డ్రైవర్ల, కండక్టర్లకు పరిస్థితులను గమనించి దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఆర్టీసీ కంట్రోలర్ సాంబశివ రావు, నాగన్న, బి.సదానందం, జె.అమరేందర్, కె.శ్యాం, పి.రవీందర్, యమ్ డి రబ్బానీ, సయ్యద్ పాషా, బి.స్వామి, కె.రాజయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని జంపన్నవాగు వరదకు గురైన వరద బాధితులకు దివంగత కందాల పణికుమార్ జ్ఞాపకార్థం కందాల ఫణికుమార్ ట్రస్టు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ఐనవోలు జెడ్పీహెచ్ఎస్ సిబ్బంది సహకారంతో గురువారం రాత్రి మేడారంలోని నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి పీహెచ్‌సీ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ.. ఇలాంటి అనుకొని విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న వరద బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోని వారికి తోచిన విధంగా సాయం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కందాల ఫణికుమార్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధితులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె.విజయలక్ష్మి, రమాదేవి, మాధవి, యోగానంద చారి, శిరీష, సన్నీ, జెడ్పీహెచ్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వరద బాధితులు దాతల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ అన్నారు. ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని ఊరట్టం వరద బాధితులకు ఎంపీపీ వాణిశ్రీ, ఎస్సై ఓంకార్ యాదవ్ చేతుల మీదుగా వంట పాత్రలు, దుప్పట్లు, పేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఊరట్టం, పడిగాపూర్ గ్రామాల్లోని బాధితులకు కూడా వంట పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొంది శ్రీధర్, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో హెల్పర్ మృతి

ములుగు రూరల్: విద్యుదాఘాతంతో హెల్పర్ మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం మండలంలోని దేవనగర్‌లో జరిగింది. మండలంలోని శ్రీనగర్‌కు చెందిన నల్లాల కృష్ణ (35)విద్యుత్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా దేవనగర్ గ్రామానికి చెందిన వెంకటమల్లుకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పని చేయకపోవడంతో మరమ్మతుల నిమిత్తం ఎల్‌సీ తీసుకున్నాడు. పనులు చేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా కావడంతో మృతి చెందాడు. ఈ ఘటనపై జూనియర్ లైన్ మెన్ మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే అప్పటికే కృష్ణ మృతి చెందాడు. దీనిపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గంలో వర్షాలతో మోరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుశాపూర్, చైన్‌పాక, రామకృష్ణా పూర్(వి) తదితర గ్రామాలల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష సాయమందించి ఆదుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ తప్పిదంవల్లే నియోజకవర్గంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని ఆరోపించారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఉడుత సరోజన రాయమల్లు, నాయకులు అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, రాంనేని రవీందర్, తోట రంజిత్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



వాజేడు: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



వెంకటాపురం(కె)లో..

వాజేడు: రైతులు రుణాలు మాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం రైతులు, బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రైతుల రుణాలను మాఫీ చేశారన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మరికాల గ్రామంలోని రైతు వేదిక వద్ద గురువారం కేసీఆర్ చిత్రపటానికి రైతులతో కలిసి జెడ్పీటీసీ పాయం రమణ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు. సర్పంచ్ వాసం సత్యవతి, నాయకులు బాలసాని శ్రీను, మద్దుకూరి ప్రసాద్, తిరుపతి ఉన్నారు.

నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ



బ్యాగులు అందజేస్తున్న శ్యామ్

వాజేడు: గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు కంపాక్స్ బాక్సులు పాస్టర్ శ్యామ్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని బొల్లారం పాఠశాలలో 65 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు.